ప్రిపరేషన్ ప్లాన్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రెండువేల ఏడువందలకు పైగా ఖాళీలతో భారీ నోటిఫికేషన్లను విడుదల చేసింది. దాదాపు పది లక్షలమంది అభ్యర్థులు ఈ పరీక్షల్లో పోటీ పడవచ్చని ఒక అంచనా. రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు వరిస్తాయి. ఇంటర్వ్యూలు లేవు. పోటీ తీవ్రంగా ఉంటుంది. సీనియర్ స్టెనోగ్రాఫర్ పోస్టులకు మినహా మిగతా అన్ని ఉద్యోగ పరీక్షల్లో జనరల్ స్టడీస్ ఉంది. సిలబస్ విస్తృతంగా ఉన్న నేపథ్యంలో పోటీలో ఈ పేపర్ నిర్ణయాత్మకంగా మారే అవకాశం ఉంది. అందుకే జీఎస్ పేపర్‌పై సరైన అవగాహనతో వ్యూహాత్మకంగా ప్రిపేర్ కావాల్సిన అవసరం ఉంది.



# జీఎస్‌పై పట్టు గెలుపు మెట్టు!

టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన ప్రస్తుత పరీక్షలకు లక్షల సంఖ్యలో అభ్యర్థులు పోటీపడతారు. గ్రూప్-4, వీఆర్‌వో, టీఎస్‌ఆర్టీసీ, ఏఎస్‌వో నోటిఫికేషన్లకు సంబంధించి జనరల్ స్టడీస్ కీలకమైంది. గ్రూప్-4కి 11, వీఆర్‌వోకి 9, టీఎస్‌ఆర్టీసీకి 11, ఏఎస్‌వోకి 13 విభాగాలను జీఎస్ సిలబస్‌గా సూచించారు. సిలబస్ ఎక్కువ, కష్టమూ అధికమే. అందుకే జీఎస్ ఉద్యోగ ఎంపికలో ప్రధానంగా మారింది.

## విస్తృత సిలబస్.. పరిమిత సమయం

జీఎస్ సిలబస్ చాలా విస్తృతం. దాన్ని 90 రోజుల్లో పటిష్ఠంగా అధ్యయనం చేయాలి. సంపూర్ణంగా చదవాలంటే సమయం సరిపోదు. అందుకే పరీక్షా పద్ధతిని సమగ్రంగా తెలుసుకోవాలి. ఏం చదవాలి? ఎలా చదవాలి? అనే అంశాలపై పోటీ పరీక్షార్థులకు అవగాహన వస్తే సరైన ప్రణాళికను సిద్ధం చేసుకోవచ్చు.



ఎ.ఎం. రెడ్డి
కెరియర్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్

**వర్తమాన విషయాలు:** ఈ విభాగం నుంచి 15- 20 ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటిలో వర్తమాన ఆర్థికాంశాలు, వర్తమాన రాజకీయ అంశాలు కూడా ఉంటాయి. సాధారణంగా పరీక్ష తేదీకి ముందు ఒక సంవత్సరకాలంలో జరిగిన సంఘటనల నుంచి ప్రశ్నలు వస్తాయి. సగానికంటే ఎక్కువ ప్రశ్నలు పరీక్షతేదీకి మూడు/ నాలుగు నెలలకు ముందు జరిగిన అంశాల నుంచే ఉంటాయి. ఉదాహరణకు మీ పరీక్ష 2018 అక్టోబర్‌లో జరిగితే- 2017 అక్టోబర్ నుంచి వర్తమాన విషయాలు చదవాలి. ఉదాహరణకు నోబుల్ బహుమతులను తీసుకుంటే 2018 సెప్టెంబర్ నాటికి 2018 బహుమతులను ప్రకటించరు. కాబట్టి 2017 అక్టోబర్‌లో ప్రకటించిన వాటినే ఇంకా అడిగే అవకాశం ఉంటుంది. అదే విధంగా ఇతర అంశాలను అధ్యయనం చేయాలి. ప్రాంతీయ, జాతీయ వర్తమాన విషయాల కోసం వార్తా పత్రికలను చదవటం దినచర్యలో భాగం చేసుకోవాలి. ప్రత్యేకంగా నోట్సు రాసుకోవాలి. రోజువారీ టీవీ వార్తలను చూడాలి. ముఖ్యమైన సంఘటనలపై వార్తాపత్రికలను చదవాలి.

**జనరల్ సైన్స్:** దీని నుంచి దాదాపు 10- 15 ప్రశ్నలు రావచ్చు. ఎన్‌సీఈఆర్‌టీ ప్రచురణలు, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల ప్రచురణలు, 8, 9, 10 తరగతుల్లోని భౌతిక, రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి నిత్య జీవిత వినియోగాలను చదివితే సరిపోతుంది.

**పర్యావరణ సమస్యలు- విపత్తు నిర్వహణ:** ఇటీవల ఈ విభాగానికి ప్రాధాన్యం పెరిగింది. ముఖ్యంగా కాలుష్యం, అడవుల విధ్వంసం- భూతాపం - హరిత గృహ వాయువులు - కరవులు - వరదలు - చక్రవాకాలు - సునామీలు - భూకంపాలు- అగ్నిపర్వతాల విస్ఫోటం - మానవ కారణమైన భారీ ప్రమాదాలు మొదలైనవి. విపత్తు నిర్వహణ చట్టంలోని అంశాలను, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో విపత్తు నిర్వహణ యంత్రాంగం, పనితీరు, విపత్తులపై ప్రజల అవగాహన మొదలైనవి చదువుతూ ఇటీవలి విపత్తులపై దృష్టి సారించాలి.

**భారతదేశ, తెలంగాణ రాష్ట్ర భౌగోళికాంశాలు:** భౌగోళిక ఉనికి- శీతోష్ణస్థితి- నేలలు లేదా మృత్తికలు, ముఖ్యమైన నదులు, ఉపనదులు, అడవులు- వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, జాతీయ పార్కులు, వ్యవసాయ పంటలు, నీటి పారుదల ప్రాజెక్టులు, ఖనిజాలు, పరిశ్రమలు- రవాణా సౌకర్యాలు, ముఖ్యంగా జనాభాకు సంబంధించిన అంశాలను చదవాలి. 8, 9, 10 తరగతుల పాఠ్య పుస్తకాలతోపాటు తెలుగు అకాడమీ పోటీపరీక్షల కోసం ఇటీవల ప్రచురించిన భారతదేశ, తెలంగాణ భౌగోళిక శాస్త్ర పుస్తకాలను అధ్యయనం చేయాలి. కొత్త జిల్లాల సమాచారాన్ని జిల్లాలవారీగా ప్రదేశాలు, ప్రాజెక్టులు, ఖనిజ వనరులపై దృష్టిసారించాలి.

**భారతదేశ, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ:** జాతీయ ఆదాయ భావనలను, పేదరిక సమస్యలను, వాటి నిర్మూలన పథకాలను, నిరుద్యోగ నిర్మూలన పథకాలను, వివిధ పంచవర్ష ప్రణాళికలను ముఖ్యంగా జాతీయ, రాష్ట్ర స్థాయుల్లో ఇటీవల ప్రవేశపెట్టిన, అమలుచేస్తున్న ఆర్థికాభివృద్ధి పథకాలు ముఖ్యం. పంచవర్ష ప్రణాళికలతో పాటు నీతి ఆయోగ్ ఏర్పాటు, నిర్వహణ, విధులను చదవాలి. ఆర్థికాంశాల్లో ఎక్కువ ప్రశ్నలు ఇటీవలి కాలానికి చెందినవే ఉంటాయి. కాబట్టి దేశ, రాష్ట్ర ఆర్థిక సర్వేలను అధ్యయనం చేసి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలి.

**భారతదేశ రాజకీయ వ్యవస్థ, భారత రాజ్యాంగం:** అత్యంత ప్రధానమైన విభాగమిది. దీని నుంచి సాధారణంగా ఎక్కువ ప్రశ్నలుంటాయి. భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలు- విభాగాలు, షెడ్యూల్స్ - పీఠిక - కొత్త రాష్ట్రాల ఏర్పాటు - ప్రాథమిక హక్కులు - ఆదేశ సూత్రాలు - ప్రాథమిక విధులు - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్మాణం - అధికారాలు - విధులు - పార్లమెంట్ రాష్ట్ర శాసన సభలు - సుప్రీంకోర్టు - హైకోర్టులు - కేంద్ర రాష్ట్ర సంబంధాలు - పంచాయతీరాజ్ - నగరపాలక సంస్థలు - షెడ్యూల్డ్ కులాలు, తెగలవారి ప్రత్యేక అంశాలు- జాతీయ కమిషన్లు - అత్యవసర పరిస్థితి - రాజ్యాంగ సవరణలు లాంటి అంశాలను వివరణాత్మకంగా అధ్యయనం చేయాలి. ప్రశ్నలు రాజ్యాంగ స్వభావం- స్వరూపం - పనితీరుపై ఉంటాయి. ప్రామాణిక గ్రంథాలనూ, ఇటీవలి ముద్రణలను మాత్రమే అనుసరించాలి.

**ఆధునిక భారతదేశ చరిత్ర, భారత స్వాతంత్ర్యోద్యమం:** ప్రాచీన, మధ్యయుగ భారతదేశ చరిత్రలను కాకుండా ఆధునిక భారతదేశ చరిత్రనూ, భారత స్వాతంత్ర్యోద్యమాన్నీ సమగ్రంగా అధ్యయనం చేయాలి. దీని కోసం తెలుగు అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్ ప్రచురణలు ఉపయోగం. గత పోటీపరీక్షల ప్రశ్నపత్రాల సాధన అవసరం.

అభ్యర్థులందరూ పూర్తిగా దృష్టి కేంద్రీకరించాల్సిన అంశాలు- తెలంగాణ చరిత్ర, సంస్కృతి. శాతవాహనుల పూర్వయుగం నుంచి అసఫ్ జాహీల పాలన వరకు అంటే 1948 వరకు కూలంకషంగా చదవాలి. తెలుగు అకాడమీ ప్రచురణలతో పాటు తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురణలు ఉపయోగం. ముఖ్యంగా శాతవాహనులు, ఇక్ష్వాకులు, విష్ణుకుండినులు, వేములవాడ చాళుక్యులు, కాకతీయులు, ముసునూరి నాయకులు, రాచకొండ, దేవరకొండ వెలమ రాజ్య చరిత్ర, ముఖ్యంగా కుతుబ్‌షాహీ వంశపాలకుల చరిత్రపై ప్రత్యేక దృష్టి సారించాలి. అసఫ్ జాహీల పాలనలో ముఖ్యంగా నిజాం అలీ పాలన, ఆరో, ఏడో నిజాంల పాలనా కాలం ముఖ్యం. సాలార్‌జంగ్ సంస్కరణలపై అవగాహన అవసరం.

**ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన:** అత్యధిక ప్రాధాన్యం ఉన్న అంశం 'తెలంగాణ ఉద్యమం - తెలంగాణ రాష్ట్ర సాధన'. పోటీపరీక్షల్లో అత్యధిక ప్రశ్నలు వచ్చే విభాగం ఇదే. సమగ్రంగా 1948 నుంచి 2014 వరకు జరిగిన వివిధ ఉద్యమ దశలను అధ్యయనం చేయాలి. ముఖ్యంగా మలి ఉద్యమ కాలాన్ని అంటే 2001 నుంచి జరిగిన సంఘటనలపై, రాష్ట్ర విభజన, పార్లమెంటు ప్రక్రియ, వివిధ కమిటీలు, వివిధ ఉద్యమాలు అంటే మిలియన్ మార్చ్, సాగర హారం, సకలజనుల సమ్మె లాంటి వాటిపై దృష్టి అవసరం.

**తెలంగాణ సమాజం, సంస్కృతి, వారసత్వం, కళలు, సాహిత్యం:** తెలంగాణకు సంబంధించిన మరొక ముఖ్యమైన అంశమిది. దీనికి తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురణలను క్షుణ్ణంగా చదవాలి. తెలంగాణ సమాజంలో వాడుకలో ఉన్న కొన్ని ప్రత్యేక పదాలపై ప్రశ్నలుంటాయి. ఉదాహరణకు అగం, అలుగు, తూము, గంగాళం, గోలెం, గుమ్మి, పునాస, యాసంగి లాంటివాటి అర్థాలు తెలుసుకోవాలి. తెలంగాణకే పరిమితమైన కొన్ని పండుగలైన బతుకమ్మ, బొడ్డెమ్మ, బోనాలు మొదలైన వాటిపై లోతుగా ప్రశ్నలుంటాయి. తెలంగాణ ప్రముఖ కవులు, వారి గ్రంథాలపై కూడా ప్రశ్నలు వస్తాయి.

**తెలంగాణ ప్రభుత్వ విధానాలు:** చివరిగా దృష్టి సారించాల్సిన అంశమిది. వీటిని 2014 నుంచి నేటివరకూ అంటే రైతుబంధు, భూముల రిజిస్ట్రేషన్ విధానాల వరకు తెలుసుకోవాలి. సిలబస్‌లోని అంశాలన్నింటిలోకి అతి తక్కువ సిలబస్‌ను కలిగి సునాయాసంగా అర్థం చేసుకునే విభాగం. కాబట్టి అన్ని పథకాలనూ, వాటిని ప్రారంభించిన తేదీలనూ, ప్రదేశాలనూ గుర్తుపెట్టుకోవాలి. పథకాల లక్ష్యాలను సవివరంగా చదవాలి.

### వీఆర్వోలకు ప్రత్యేకం

**నైతిక విలువలు, మహిళలు, బలహీన వర్గాల సమస్యలు:** వీఆర్వో పరీక్షకు పై అంశాలతో పాటు మరో ప్రత్యేకాంశాన్ని చేర్చారు. అదే నైతిక విలువలు, సమాజంలోని మహిళా సమస్యలు, బలహీన వర్గాల సమస్యల పట్ల అవగాహన, వారి పట్ల సున్నితంగా, గౌరవంగా, వ్యవహరించే ధోరణులు. వారి కోసం రూపొందించి, అమలు చేస్తున్న పథకాలు, వారి రక్షణ, గౌరవ మర్యాదలకు సంబంధించిన చట్టాలపై ప్రాథమిక అవగాహన ఉండాలి. దీనికి సంబంధించి సమస్యలు, వాటి పరిష్కారాల నుంచి ప్రశ్నలు ఉంటాయి.

**గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్:** ప్రత్యేకించి వీఆర్వో పరీక్షకు ఎక్కువ ప్రశ్నలు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌పై ఉంటాయి. ఇది గ్రహించి అత్యధిక ప్రాధాన్యంతో ప్రిపేర్ కావాలి.



| పరీక్ష | పోస్టులు | కనీస అర్హత | ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | | పరీక్ష తేదీ |
|---|---|---|---|---|---|
| | | | ప్రారంభం | చివరితేదీ | |
| **గ్రూప్-4:** జూనియర్ అసిస్టెంట్ | 1037 | డిగ్రీ | జూన్ 7 | జులై 6 | 7.10.2018 |
| టైపిస్ట్ | 437 | డిగ్రీతో పాటు హయ్యర్ గ్రేడ్ తెలుగు టైప్ రైటింగ్ కలిగి ఉండాలి. | | | |
| జూనియర్ స్టెనో | 47 | డిగ్రీతోపాటు హయ్యర్ గ్రేడ్ టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ తప్పనిసరి. | | | |
| **విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్ఓ)** | 700 | ఇంటర్ ఉత్తీర్ణత. | జూన్ 8 | జులై 2 | 16.09.2018 |
| **మండల ప్రణాళిక, గణాంక అధికారి/ సహాయ గణాంక అధికారి** | 474 | స్టాటిస్టిక్స్ సబ్జెక్టుగా డిగ్రీ లేదా గణితం లేదా కామర్స్ లేదా ఎకనామిక్స్ లేదా కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణత. | జూన్ 8 | జులై 2 | 2.09.2018 |
| **టీఎస్ ఆర్టీసీ** జూనియర్ అసిస్టెంట్ (పర్సనల్) | 33 | డిగ్రీతోపాటు తెలుగు లేదా ఇంగ్లిష్ టైప్ రైటింగ్ లోయర్‌గ్రేడ్ | జూన్ 7 | జులై 6 | 7.10.2018 |
| జూనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్) | 39 | కామర్స్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. | | | |
| **సీనియర్ స్టెనో** | 19 | డిగ్రీతోపాటు హయ్యర్ గ్రేడ్‌షార్ట్ హ్యాండ్, టైప్ రైటింగ్ కలిగి ఉండాలి. | జూన్ 11 | జులై 2 | ప్రకటించలేదు. |

నోటిఫికేషన్లు, పరీక్షలకు సంబంధించి మరిన్ని వివరాలకు **www.eenadupratibha.net** చూడవచ్చు.

రక్షణ రంగంలో పనిచేయాలనుకునే అభ్యర్థులకు ఏఎఫ్ క్యాట్ ద్వారా మంచి అవకాశం వచ్చింది. సాధారణ డిగ్రీ, ఇంజినీరింగ్ విభాగాల్లో పట్టా అందుకున్న వారు అప్లై చేసుకోడానికి అర్హులు. మంచి వేతనం, ఇతర సౌకర్యాలతో సమాజంలో గౌరవనీయ హోదాను అందించే ఉద్యోగం ఇది. మహిళలూ దరఖాస్తు చేసుకోవచ్చు.

# ఆకాశవీధిలో ఆఫీసర్!



## ఏఎఫ్ క్యాట్

డిగ్రీ అర్హతతో ఉన్న మేటి కొలువుల్లో ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్టు (ఏఎఫ్ క్యాట్) ఒకటి. దీనిద్వారా భారత వైమానిక దళంలో ఫ్లయింగ్ (పైలట్), గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్) విభాగాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సొంతం చేసుకోవచ్చు. విధుల్లో చేరినవారికి రూ. ఎనభై వేలకు పైగా వేతనంతోపాటు పలు ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఈ పోస్టులకు విద్యార్థినులూ దరఖాస్తు చేసుకోవచ్చు. తాజాగా 182 ఖాళీల భర్తీకి ఏఎఫ్ క్యాట్ ప్రకటన వెలువడింది.

ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్), ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ (ఫ్లయింగ్), మెటీరియాలజీ బ్రాంచ్ గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్) ఖాళీల భర్తీకి భారత వైమానిక దళం ఏడాదికి రెండుసార్లు నిర్వహించే ఉమ్మడి ప్రవేశపరీక్షే.. ఏఎఫ్ క్యాట్. ప్రతి సంవత్సరం మే/ జూన్, డిసెంబరుల్లో ఈ ప్రకటన వెలువడుతుంది. పరీక్షను ఏడాదికి రెండుసార్లు నిర్వహిస్తున్నారు. కాబట్టి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఇదే లక్ష్యంగా సన్నద్ధమైతే ఉద్యోగం సొంతం చేసుకోవచ్చు.

అభ్యర్థులు ఏఎఫ్ క్యాట్ ఎంట్రీ, ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ, మెటీరియాలజీ ఎంట్రీ విభాగాల్లో ఉద్యోగాలకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవాలి. తగు అర్హతలు ఉంటే మూడింటికీ దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఫ్లయింగ్ బ్రాంచి**

**విద్యార్హత:** ఈ విభాగంలోని పోస్టులకు 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ పూర్తిచేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇంటర్ / +2లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివి ఉండాలి.

**వయసు:** జులై 1, 2019 నాటికి 20 నుంచి 24 ఏళ్లలోపు ఉండాలి.

**ఎత్తు:** కనీసం 162.5 సెం.మీ ఉండాలి. ఎలాంటి దృష్టి దోషం ఉండకూడదు.

**గ్రౌండ్ డ్యూటీ - టెక్నికల్ బ్రాంచి**

**విభాగం:** ఏరోనాటికల్ ఇంజినీర్ (ఎలక్ట్రానిక్స్)

**విద్యార్హత:** 60 శాతం మార్కులతో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ లేదా ఎలక్ట్రానిక్స్ లేదా ఎలక్ట్రికల్ లేదా కమ్యూనికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్... తదితర విభాగాల్లో ఎందులోనైనా బీటెక్/ బీఈ పూర్తిచేసినవాళ్లు అర్హులు. ఇంటర్/ +2లో ఫిజిక్స్, మ్యాథ్స్‌ల్లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.

**విభాగం:** ఏరోనాటికల్ ఇంజినీర్ (మెకానికల్)

**విద్యార్హత:** 60 శాతం మార్కులతో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ లేదా ఏరోస్పేస్ లేదా ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ లేదా మెకానికల్ లేదా ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వీటిలో ఏ విభాగంలోనైనా బీటెక్/ బీఈ పూర్తిచేసినవాళ్లు అర్హులు. ఇంటర్/+2లో ఫిజిక్స్, మ్యాథ్స్ ల్లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** పై రెండు పోస్టులకు జులై 1, 2019 నాటికి 20 నుంచి 26 ఏళ్లలోపు వయసువారు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎత్తు:** పురుషులైతే 157.5, మహిళలు 152 సెం.మీ. ఉండాలి.

**గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ బ్రాంచి**

ఇందులో 4 విభాగాలున్నాయి. 1. అడ్మినిస్ట్రేషన్ 2. లాజిస్టిక్స్ 3. అకౌంట్స్ 4. ఎడ్యుకేషన్.

**అడ్మినిస్ట్రేషన్, లాజిస్టిక్స్:** కనీసం 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ.

**అకౌంట్స్:** 60 శాతం మార్కులతో బీకాం.

**ఎడ్యుకేషన్:** ఏదైనా డిగ్రీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణతతోపాటు పీజీలో ఇంగ్లిష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్, ఇంటర్నేషనల్ స్టడీస్, సైకాలజీ, కంప్యూటర్ సైన్స్, ఐటీ, మేనేజ్‌మెంట్, మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం, పబ్లిక్ రిలేషన్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్‌ల్లో ఏదైనా కోర్సులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

**వయసు:** పై నాలుగు పోస్టులకు జులై 1, 2019 నాటికి 20 నుంచి 26 ఏళ్లలోపువాళ్లు అర్హులు **ఎత్తు:** పురుషులు 157.5, మహిళలు 152 సెం.మీ. ఉండాలి.

ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ విభాగానికి ఎన్‌సీసీ సీనియర్ డివిజన్ సి సర్టిఫికెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీతోపాటు 10+2లో మ్యాథ్స్, ఫిజిక్స్ ల్లోనూ 60 శాతం తప్పనిసరి.

**మెటీరియాలజీ బ్రాంచి:** ఈ బ్రాంచి కూడా గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ విభాగంలోకే వస్తుంది. డిగ్రీలో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణతతోపాటు కనీసం 50 శాతం మార్కులతో సైన్స్ కోర్సుల్లో పీజీ పూర్తిచేసివవారు అర్హులు.

**దరఖాస్తులు:** ఆన్‌లైన్‌లో జూన్ 16 నుంచి జులై 15 వరకు. **పరీక్ష తేదీ:** తర్వాత ప్రకటిస్తారు. **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రం:** హైదరాబాద్

**వెబ్‌సైట్:** https://afcat.cdac.in, http://careerairforce.nic.in

### ఎంపిక ఇలా!

**రాత** పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టుల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఏ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అభ్యర్థులందరికీ ఉమ్మడి ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. అంటే ప్రశ్నపత్రం అన్ని విభాగాలకూ ఒక్కటే. టెక్నికల్ బ్రాంచి పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారు అదనంగా ఇంజినీరింగ్ నాలెడ్జ్ టెస్ట్ (ఈకేటీ) రాయాల్సి ఉంటుంది. రాత పరీక్షలో వంద మార్కులకు బహుళైచ్ఛిక విధానంలో ప్రశ్నపత్రం ఉంటుంది. ఇందులో జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లిష్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, మిలటరీ ఆప్టిట్యూడ్ విభాగాల నుంచి ప్రశ్నలుంటాయి. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు స్టేజ్-1, స్టేజ్-2 పరీక్షలు నిర్వహిస్తారు.

## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

**స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్**

విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్/ డిప్యూటేషన్ ప్రాతిపదికన ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ. ఎస్‌పీఏ 2017 ఫిబ్రవరి 23న విడుదల చేసిన నోటిఫికేషన్‌కు ఇది కొనసాగింపు ఉద్యోగ ప్రకటన. **విభాగాలు:** ప్లానింగ్, ఆర్కిటెక్చర్. **పోస్టు-ఖాళీలు:** ప్రొఫెసర్- 05, అసోసియేట్ ప్రొఫెసర్- 11, అసిస్టెంట్ ప్రొఫెసర్- 17. **అర్హత:** సంబంధిత విభాగంలో బ్యాచిలర్స్/ మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు బోధన, పరిశోధన అనుభవం ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **చివరితేది:** 06.07.2018.

**వెబ్‌సైట్:** www.spav.ac.in

### అర్హత పరీక్ష

**సీటెట్- సెప్టెంబర్ 2018**

కేంద్రీయ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం నిర్వహించే కేంద్రీయ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(సీటెట్) ప్రకటనను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. **అర్హత:** సీనియర్ సెకండరీ ఉత్తీర్ణతతోపాటు డీఎడ్ లేదా గ్రాడ్యుయేషన్‌తో డీఎడ్/ బీఎడ్ ఉండాలి. **రాతపరీక్ష తేది:** 16.09.2018. **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ:** 22.06.2018 నుంచి 19.07.2018 వరకు. **పూర్తి వివరాలు:** 12.06.2018 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. **వెబ్‌సైట్:** https://ctet.nic.in/

### వాక్ ఇన్స్

**ఎంఎస్ఎంఈ- టూల్ రూమ్**

హైదరాబాద్‌లోని ఎంఎస్ఎంఈ- టూల్ రూమ్‌లో ఒప్పంద ప్రాతిపదికన ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ. **విభాగాలు / పోస్టులు:** సీఏడీ/ సీఏఎం/ సీఏఈ, ఎంబెడెడ్ సిస్టమ్స్, అకడమిక్, ఇంగ్లిష్, మ్యాథమేటిక్స్, ఆపరేటర్స్/ ట్రేడ్స్‌మెన్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్/ పర్సనల్ సెక్రటరీ, హార్డ్‌వేర్ ఇంజినీర్/ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్. **అర్హత:** సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, బీఏ, ఎంఏ, ఎంఎస్సీ ఉత్తీర్ణత. **ఇంటర్వ్యూ తేది:** 08.06.2018.

**వెబ్‌సైట్:** http://www.citdindia.org/

**పుణె కంటోన్మెంట్ బోర్డులో ఖాళీలు**

పుణె కంటోన్మెంట్ బోర్డు నిర్వహిస్తున్న వివిధ పాఠశాలల్లో ఒప్పంద ప్రాతిపదికన టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ.

**పోస్టు:** స్పెషల్ ఎడ్యుకేటర్స్, కౌన్సెలర్, సబ్జెక్టు టీచర్లు, ఆయా, ల్యాబ్ అసిస్టెంట్, టెక్నికల్ హెల్పర్, ఫ్యూన్ తదితరాలు. **ఖాళీలు:** 95 **అర్హత:** ఐటీఐ, డిప్లొమా, బ్యాచిలర్ డిగ్రీ, పీజీ, డీఎడ్, బీఎడ్. **ఇంటర్వ్యూ తేదీలు:** జూన్ 11, 12.

**వేదిక:** డాక్టర్ అంబేడ్కర్ మెమోరియల్ హై స్కూల్, షోలాపూర్ బజార్, పుణె. **వెబ్‌సైట్:** www.punecantonmentboard.org

మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు



**రక్షణ రంగంలో ఉద్యోగాలు**

రక్షణ రంగంలో ఉద్యోగాలకు మూడు ప్రకటనలు వెలువడ్డాయి. డిగ్రీతో ఎయిర్‌ఫోర్స్, ఇంటర్‌తో నేవీలో సబ్‌లెఫ్టినెంట్‌లు, సెయిలర్‌లుగా చేరడానికి అవకాశాలు వచ్చాయి. మంచి వేతనం, ఇతర సౌకర్యాలతో సమాజంలో గౌరవనీయ హోదాను ఈ కొలువులు సమకూరుస్తాయి. ఎయిర్‌ఫోర్స్‌లో రూ.ఎనభైవేలకు పైగా వేతనం అందుతుంటే, నేవీ క్యాడెట్ ఎంట్రీ స్కీంలో ఇంజినీరింగ్ విద్యను ఉచితంగా అందిస్తారు.

# పిలుస్తున్నాయ్.. నింగి నీరూ!

డిగ్రీ అర్హతతో ఉన్న మేటి కొలువుల్లో ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్టు (ఏఎఫ్ క్యాట్) ఒకటి. దీనిద్వారా భారత వైమానిక దళంలో ఫ్లయింగ్ (పైలట్), గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్) విభాగాల్లో ఉన్నతస్థాయి ఉద్యోగాలను సొంతం చేసుకోవచ్చు. విధుల్లో చేరినవారికి రూ. ఎనభై వేలకు పైగా వేతనంతోపాటు పలు ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఈ పోస్టులకు విద్యార్థినులూ దరఖాస్తు చేసుకోవచ్చు. తాజాగా 182 ఖాళీల భర్తీకి ఏఎఫ్ క్యాట్ ప్రకటన వెలువడింది.

ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్), ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ (ఫ్లయింగ్), మెటీరియాలజీ బ్రాంచ్ గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్) ఖాళీల భర్తీకి భారత వైమానిక దళం ఏడాదికి రెండు సార్లు నిర్వహించే ఉమ్మడి ప్రవేశపరీక్షే.. ఏఎఫ్ క్యాట్. ఏటా మే/జూన్, డిసెంబరుల్లో ఈ ప్రకటన వెలువడుతుంది. పరీక్షను ఏడాదికి రెండుసార్లు నిర్వహిస్తున్నారు. కాబట్టి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఇదే లక్ష్యంగా సన్నద్ధమైతే ఉద్యోగం సొంతం చేసుకోవచ్చు.

అభ్యర్థులు ఏఎఫ్ క్యాట్ ఎంట్రీ, ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ, మెటీరియాలజీ ఎంట్రీ విభాగాల్లో ఉద్యోగాలకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవాలి. తగు అర్హతలు ఉంటే మూడింటికీ దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఫ్లయింగ్ బ్రాంచి**

**విద్యార్హత:** ఈ విభాగంలోని పోస్టులకు 60

## ఏఎఫ్ క్యాట్

శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ పూర్తిచేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇంటర్ / +2లో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివి ఉండాలి.

**వయసు:** జులై 1, 2019 నాటికి 20 నుంచి 24 ఏళ్లలోపు ఉండాలి. **ఎత్తు:** కనీసం 162.5 సెం.మీ ఉండాలి. ఎలాంటి దృష్టి దోషం ఉండకూడదు.

**గ్రౌండ్ డ్యూటీ - టెక్నికల్ బ్రాంచి**

**విభాగం:** ఏరోనాటికల్ ఇంజినీర్ (ఎలక్ట్రానిక్స్)

**విద్యార్హత:** 60 శాతం మార్కులతో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ లేదా ఎలక్ట్రానిక్స్ లేదా ఎలక్ట్రికల్ లేదా కమ్యూనికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్... తదితర విభాగాల్లో ఎందులోనైనా బీటెక్/ బీఈ పూర్తిచేసినవాళ్లు అర్హులు. ఇంటర్/ +2లో ఫిజిక్స్, మ్యాథ్స్‌ల్లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.

**విభాగం:** ఏరోనాటికల్ ఇంజినీర్ (మెకానికల్)

**విద్యార్హత:** 60 శాతం మార్కులతో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ లేదా ఏరోస్పేస్ లేదా ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ లేదా మెకానికల్ లేదా ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ వీటిలో ఏ విభాగంలోనైనా బీటెక్/ బీఈ పూర్తిచేసినవాళ్లు అర్హులు. ఇంటర్/+2లో ఫిజిక్స్, మ్యాథ్స్‌ల్లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** పై రెండు పోస్టులకు జులై 1, 2019 నాటికి 20 నుంచి 26 ఏళ్లలోపు వయసువారు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎత్తు:** పురుషులైతే 157.5, మహిళలు 152 సెం.మీ. ఉండాలి.

**గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ బ్రాంచి**

ఇందులో 4 విభాగాలున్నాయి. 1. అడ్మినిస్ట్రేషన్ 2. లాజిస్టిక్స్ 3. అకౌంట్స్ 4. ఎడ్యుకేషన్. **అడ్మినిస్ట్రేషన్, లాజిస్టిక్స్:** కనీసం 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ.

**అకౌంట్స్:** 60 శాతం మార్కులతో బీకాం.

**ఎడ్యుకేషన్:** ఏదైనా డిగ్రీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణతతోపాటు పీజీలో ఇంగ్లిష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, ఇంటర్నేషనల్ రిలేషన్స్, ఇంటర్నేషనల్ స్టడీస్, సైకాలజీ, కంప్యూటర్ సైన్స్, ఐటీ, మేనేజ్‌మెంట్, మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం, పబ్లిక్ రిలేషన్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్ వీటిలో ఏదైనా కోర్సులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

**వయసు:** పై నాలుగు పోస్టులకు జులై 1, 2019 నాటికి 20 నుంచి 26 ఏళ్లలోపువాళ్లు అర్హులు. **ఎత్తు:** పురుషులు 157.5, మహిళలు 152 సెం.మీ. ఉండాలి.

ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ విభాగానికి ఎన్‌సీసీ సీనియర్ డివిజన్ సి సర్టిఫికెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీతోపాటు 10+2లో మ్యాథ్స్, ఫిజిక్స్ ల్లోనూ 60 శాతం తప్పనిసరి.

**మెటీరియాలజీ బ్రాంచి:** ఈ బ్రాంచి కూడా గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ విభాగంలోకే వస్తుంది. డిగ్రీలో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణతతోపాటు కనీసం 50 శాతం మార్కులతో సైన్స్ కోర్సుల్లో పీజీ పూర్తిచేసినవారు అర్హులు.

**దరఖాస్తులు:** ఆన్‌లైన్‌లో జూన్ 16 నుంచి జులై 15 వరకు. **పరీక్ష తేదీ:** తర్వాత ప్రకటిస్తారు. **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రం:** హైదరాబాద్

**వెబ్‌సైట్:** https://afcat.cdac.in, http://careerairforce.nic.in

### ఎంపిక ఇలా!

రాతపరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టుల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఏ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అభ్యర్థులందరికీ ఉమ్మడి ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. అంటే ప్రశ్నపత్రం అన్ని విభాగాలకూ ఒక్కటే. టెక్నికల్ బ్రాంచి పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారు అదనంగా ఇంజినీరింగ్ నాలెడ్జ్ టెస్ట్ (ఈకేటీ) రాయాల్సి ఉంటుంది. రాత పరీక్షలో వంద మార్కులకు బహుళైచ్ఛిక విధానంలో ప్రశ్నపత్రం ఉంటుంది. ఇందులో జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లిష్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, మిలటరీ ఆప్టిట్యూడ్ విభాగాల నుంచి ప్రశ్నలుంటాయి. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు స్టేజ్-1, స్టేజ్-2 పరీక్షలు నిర్వహిస్తారు. స్టేజ్ -1లో చిన్న అసైన్‌మెంట్స్, పజిల్స్ లాంటి వాటి ద్వారా అభ్యర్థి మేధో స్థాయిలను తెలుసుకుంటారు. ఇందులో అర్హత సాధించినవారే స్టేజ్ -2కి వెళ్తారు. స్టేజ్ -2లో సైకాలజిస్టు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తారు. ఫ్లయింగ్ బ్రాంచికి దరఖాస్తు చేసుకున్నవారికి ఇంటర్వ్యూ అనంతరం కంప్యూటరైజ్డ్ పైలట్ సెలక్షన్ సిస్టం (సీపీఎస్ఎస్) పరీక్ష ఉంటుంది అన్ని పరీక్షలూ విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను శిక్షణలోకి తీసుకుంటారు.

## నేవీలో సెయిలర్లు



ఇండియన్ నేవీ సెయిలర్ (సీనియర్ సెకండరీ రిక్రూట్స్ (ఎస్ఎస్ఆర్), ఆర్టిఫిషర్ అప్రెంటిస్ (ఏఏ) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపీసీ గ్రూప్‌తో ఇంటర్ పూర్తిచేసినవాళ్లు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. రాతపరీక్ష, ఫిజికల్, మెడికల్ టెస్టుల ద్వారా నియామకాలు చేపడతారు. ఎంపికైనవారికి ఫిబ్రవరి, 2019 నుంచి శిక్షణ మొదలవుతుంది. విధుల్లోకి చేరిన తర్వాత రూ.35,000 - 42,000 వరకు ప్రారంభ వేతనం పొందవచ్చు. దీంతోపాటు పలు ప్రోత్సాహకాలు లభిస్తాయి. భవిష్యత్తులో చీఫ్ పెటీ ఆఫీసర్-1 హోదా వరకు చేరుకోవచ్చు. రెండు పోస్టులకు విడిగా దరఖాస్తు చేసుకోవాలి.

**విద్యార్హత:** ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్‌తోపాటు కెమిస్ట్రీ/ బయాలజీ/ కంప్యూటర్ సైన్స్ వీటిల్లో ఏదో ఒక సబ్జెక్టు చదివుండాలి. ఆర్టిఫిషర్ అప్రెంటిస్ పోస్టులకు ఈ సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం మార్కులు సాధించడం తప్పనిసరి. ఈ రెండు పోస్టులకూ కేవలం పురుష అభ్యర్థులే అర్హులు.

**వయసు:** ఎస్ఎస్ఆర్ పోస్టులకు ఫిబ్రవరి 1, 1998 - జనవరి 31, 2002 మధ్య జన్మించినవాళ్లు అర్హులు. ఏఏ పోస్టులకు ఫిబ్రవరి 1, 1999- జనవరి 31, 2002 మధ్య జన్మించినవాళ్లు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎంపిక విధానం:** రెండు పోస్టులకు రాతపరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు (పీఎఫ్‌టీ), మెడికల్ టెస్టుల ద్వారా అర్హులను ఎంపికచేస్తారు. సెప్టెంబరు / అక్టోబరుల్లో పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు నిర్దేశిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి. ఎస్ఎస్ఆర్ పోస్టులకు పరీక్ష జరిగిన రోజే ఫలితాలు వెలువడతాయి. ఇందులో ఎంపికైనవారికి పీఎఫ్‌టీ, మెడికల్ టెస్టులు ఒకటి లేదా రెండు రోజుల్లో పూర్తిచేస్తారు. ఏఏ పోస్టులకు పరీక్ష అనంతరం రెండు వారాల తర్వాత ఫలితాలు వెలువడతాయి. రాత పరీక్షలో ప్రతిభ ప్రాతిపదికన 1200 మందిని తర్వాత దశ పరీక్షలకు ఎంపికచేస్తారు.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జూన్ 15

**కాల్ లెటర్లు:** ఆగస్టు చివరి నాటికి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.

**పరీక్షలు:** సెప్టెంబరు / అక్టోబరులో ఉంటాయి.

**ఫలితాలు:** డిసెంబరు 20 నాటికి నేవీ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటాయి.

**వెబ్ సైట్:** www.joinindiannavy.gov.in

## 10+2 బీటెక్ క్యాడెట్ ఎంట్రీ

ఉచితంగా బీటెక్ చదువు, కోర్సు పూర్తికాగానే కొలువు కల్పిస్తోంది ఇండియన్ నేవీ. 10+2 బీటెక్ క్యాడెట్ ఎంట్రీ స్కీం ద్వారా ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని అందుకోవచ్చు. ఎంపికైనవారు కేరళలోని నేవల్ అకాడమీ- ఎజిమాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ లేదా మెకానికల్ బ్రాంచీల్లో నాలుగేళ్లపాటు ఇంజినీరింగ్ చదువుతారు. జేఎన్‌యూ, న్యూదిల్లీ బీటెక్ పట్టా అందిస్తుంది.

**విద్యార్హత:** ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్‌ల్లో 70 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు పదోతరగతి లేదా ఇంటర్ ఇంగ్లిష్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించాలి.

**ఇతర అర్హతలు:** అభ్యర్థులు జేఈఈ మెయిన్ -2018లో అర్హత సాధించాలి. ఈ పోస్టులకు అవివాహిత పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులు. ఎత్తు కనీసం 157 సెం.మీ. ఉండాలి. ఎత్తుకు తగ్గ బరువు తప్పనిసరి.

**వయసు:** జులై 2, 1999 - జనవరి 1, 2002 మధ్య జన్మించినవారు అర్హులు

**ఎంపిక:** దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను జేఈఈ-2018 మెయిన్‌లో సాధించిన ర్యాంకు ద్వారా షార్ట్‌లిస్టు చేస్తారు. సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ) బెంగళూరు, భోపాల్, కోయంబత్తూరు, విశాఖపట్నంల్లో ఏదోఒక చోట జులై - అక్టోబరు మధ్య కాలంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా సైకలాజికల్ పరీక్షలు, గ్రూప్ పరీక్షలు, ముఖాముఖి నిర్వహిస్తారు.

**శిక్షణ:** ఎంపికైనవారికి శిక్షణ తరగతులు జనవరి 2019 నుంచి ప్రారంభవుతాయి. విజయవంతంగా కోర్సు పూర్తిచేసుకున్న వారికి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)-న్యూదిల్లీ ఇంజినీరింగ్ డిగ్రీని ప్రదానం చేస్తుంది. కోర్సు ఫీజు, భోజనం, వసతి, దుస్తులు తదితర ఖర్చులన్నీ నేవీ భరిస్తుంది. కోర్సు అనంతరం సబ్‌లెఫ్టినెంట్ హోదాతో నేవీలో విధుల్లోకి చేరతారు.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జూన్ 21

**వెబ్‌సైట్:** https://www.joinindian-navy.gov.in

# జీఎస్‌పై పట్టు గెలుపు మెట్టు!

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రెండువేల ఏడువందలకు పైగా ఖాళీలతో భారీ నోటిఫికేషన్లను విడుదల చేసింది. దాదాపు పది లక్షలమంది అభ్యర్థులు ఈ పరీక్షల్లో పోటీ పడవచ్చని ఒక అంచనా. రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు వరిస్తాయి. ఇంటర్వ్యూలు లేవు. పోటీ తీవ్రంగా ఉంటుంది. సీనియర్ స్టెనోగ్రాఫర్ పోస్టులకు మినహా మిగతా అన్ని ఉద్యోగ పరీక్షల్లో జనరల్ స్టడీస్ ఉంది. సిలబస్ విస్తృతంగా ఉన్న నేపథ్యంలో పోటీలో ఈ పేపర్ నిర్ణయాత్మకంగా మారే అవకాశం ఉంది. అందుకే జీఎస్ పేపర్‌పై సరైన అవగాహనతో వ్యూహాత్మకంగా ప్రిపేర్ కావాలి.**



టీఎస్‌పీఎస్సీ గ్రూప్-4, వీఆర్ఓ, టీఎస్ఆర్టీసీ, ఏఎస్ఓ పరీక్షల ప్రిపరేషన్ ప్లాన్

టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన ప్రస్తుత పరీక్షలకు లక్షల మంది అభ్యర్థులు పోటీపడతారని అంచనా వేస్తున్నారు. గ్రూప్-4, వీఆర్‌వో, టీఎస్ఆర్టీసీ, ఏఎస్‌వో నోటిఫికేషన్లకు సంబంధించి జనరల్ స్టడీస్ కీలకమైంది. గ్రూప్-4కి 11, వీఆర్‌వోకి 9, టీఎస్ఆర్టీసీకి 11, ఏఎస్‌వోకి 13 విభాగాలను జీఎస్ సిలబస్‌గా సూచించారు.

సిలబస్ ఎక్కువ, కష్టమూ అధికమే. అందుకే జీఎస్ విభాగం ఉద్యోగ ఎంపికలో ప్రధానమైందని చెప్పవచ్చు. ప్రతి ఒక్క మార్కు మెరిట్ లిస్ట్‌పై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది.



ఎ.ఎం. రెడ్డి
కెరియర్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్

**వర్తమాన విషయాలు:** ఈ విభాగం నుంచి 15-20 ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటిలో వర్తమాన ఆర్థికాంశాలు, వర్తమాన రాజకీయ అంశాలూ ఉంటాయి. సాధారణంగా పరీక్ష తేదీకి ముందు ఒక సంవత్సరకాలంలో జరిగిన సంఘటనల నుంచి ప్రశ్నలు వస్తాయి. సగాని కంటే ఎక్కువ ప్రశ్నలు పరీక్ష తేదీకి మూడు/ నాలుగు నెలలకు ముందు జరిగిన అంశాల నుంచే ఉంటాయి.

**జనరల్ సైన్స్:** దీని నుంచి దాదాపు 10- 15 ప్రశ్నలు రావచ్చు. ఎన్‌సీఈఆర్‌టీ ప్రచురణలు, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల ప్రచురణలు, 8, 9, 10 తరగతుల్లోని భౌతిక, రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి రోజువారీ జీవితంలో వాటి వినియోగాలను తెలుసుకోవాలి.

**పర్యావరణ సమస్యలు– విపత్తు నిర్వహణ:** దీనిలో ముఖ్యంగా కాలుష్యం, అడవుల విధ్వంసం- భూతాపం - హరిత గృహ వాయువులు - కరవులు - వరదలు - చక్రవాకాలు - సునామీలు - భూకంపాలు- అగ్నిపర్వతాల విస్ఫోటం - మానవ కారణమైన భారీ ప్రమాదాలు మొదలైనవి చదవాలి.

**భారతదేశ, తెలంగాణ రాష్ట్ర భౌగోళికాంశాలు:** భౌగోళిక ఉనికి- శీతోష్ణస్థితి- నేలలు లేదా మృత్తికలు, ముఖ్యమైన నదులు, ఉపనదులు, అడవులు- వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, జాతీయ పార్కులు, వ్యవసాయ పంటలు, నీటి పారుదల ప్రాజెక్టులు ముఖ్యంగా జనాభాకు సంబంధించిన అంశాలను చదవాలి. కొత్త జిల్లాల సమాచారాన్ని జిల్లాలవారీగా ప్రదేశాలు, ప్రాజెక్టులు, ఖనిజ వనరులపై దృష్టిసారించాలి.

**భారతదేశ, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ:** జాతీయ ఆదాయ భావనలను, పేదరిక సమస్యలను, వాటి నిర్మూలన పథకాలను, నిరుద్యోగ నిర్మూలన పథకాలను, వివిధ పంచవర్ష ప్రణాళికలను ముఖ్యంగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఇటీవల ప్రవేశపెట్టిన, అమలుచేస్తున్న ఆర్థికాభివృద్ధి పథకాలు ముఖ్యం. పంచవర్ష ప్రణాళికలతోపాటు నీతి ఆయోగ్ ఏర్పాటు, నిర్వహణ, విధులను చదవాలి.

**భారతదేశ రాజకీయ వ్యవస్థ, భారత రాజ్యాంగం:** అత్యంత ప్రధానమైన విభాగమిది. దీని నుంచి సాధారణంగా ఎక్కువ ప్రశ్నలుంటాయి. భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలు- విభాగాలు, షెడ్యూల్స్ - పీఠిక - కొత్త రాష్ట్రాల ఏర్పాటు - ప్రాథమిక హక్కులు - ఆదేశ సూత్రాలు - ప్రాథమిక విధులు - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్మాణం - అధికారాలు - విధులు - పార్లమెంట్ రాష్ట్ర శాసన సభలు - సుప్రీంకోర్టు - హైకోర్టులు - కేంద్ర రాష్ట్ర సంబంధాలు, రాజ్యాంగ సవరణలు లాంటి వాటిని అధ్యయనం చేయాలి.

**ఆధునిక భారతదేశ చరిత్ర, భారత స్వాతంత్ర్యోద్యమం:** ప్రాచీన, మధ్యయుగ భారతదేశ చరిత్రలను కాకుండా ఆధునిక భారతదేశ చరిత్రనూ, భారత స్వాతంత్ర్యోద్యమాన్నీ సమగ్రంగా అధ్యయనం చేయాలి. దీని కోసం తెలుగు అకాడమీ ప్రచురణలను, నేషనల్ బుక్ ట్రస్ట్ ప్రచురణలు ఉపయోగం.

అభ్యర్థులందరూ పూర్తిగా దృష్టి కేంద్రీకరించాల్సిన అంశాలు- తెలంగాణ చరిత్ర, సంస్కృతి; తెలంగాణ ప్రభుత్వ విధానాలు, 'తెలంగాణ ఉద్యమం - తెలంగాణ రాష్ట్ర సాధన'. ముఖ్యంగా మలి ఉద్యమ కాలాన్ని అంటే 2001 నుంచి జరిగిన సంఘటనలపై దృష్టి అవసరం. తెలంగాణ సమాజంలో వాడుకలో ఉన్న కొన్ని ప్రత్యేక పదాలపై ప్రశ్నలుంటాయి.

### వీఆర్వోలకు ప్రత్యేకం

**నైతిక విలువలు, మహిళలు, బలహీన వర్గాల సమస్యలు:** వీఆర్వో పరీక్షలో మరో ప్రత్యేకాంశాన్ని చేర్చారు. అదే నైతిక విలువలు, సమాజంలోని మహిళా సమస్యలు, బలహీన వర్గాల సమస్యల పట్ల అవగాహన, వారి పట్ల సున్నితంగా, గౌరవంగా, వ్యవహరించే ధోరణులు. వారి కోసం రూపొందించి, అమలు చేస్తున్న పథకాలు, వారి రక్షణ, గౌరవ మర్యాదలకు సంబంధించిన చట్టాలపై ప్రాథమిక అవగాహన ఉండాలి. దీంతోపాటు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌పై ఎక్కువ ప్రశ్నలు ఉంటాయనే విషయాన్ని గుర్తించి ప్రిపేర్ కావాలి.

## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

**స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్**

విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్/ డిప్యూటేషన్ ప్రాతిపదికన ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ. ఎస్‌పీఏ 2017 ఫిబ్రవరి 23న విడుదల చేసిన నోటిఫికేషన్‌కు ఇది కొనసాగింపు ఉద్యోగ ప్రకటన. **విభాగాలు:** ప్లానింగ్, ఆర్కిటెక్చర్. **పోస్టు–ఖాళీలు:** ప్రొఫెసర్- 05, అసోసియేట్ ప్రొఫెసర్- 11, అసిస్టెంట్ ప్రొఫెసర్- 17. **అర్హత:** సంబంధిత విభాగంలో బ్యాచిలర్స్/ మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు బోధన, పరిశోధన అనుభవం ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. **చివరితేది:** 06.07.2018.

**వెబ్‌సైట్:** www.spav.ac.in

### అర్హత పరీక్ష

**సీటెట్- సెప్టెంబర్ 2018**

కేంద్రీయ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం నిర్వహించే కేంద్రీయ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(సీటెట్) ప్రకటనను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. **అర్హత:** సీనియర్ సెకండరీ ఉత్తీర్ణతతోపాటు డీఎడ్ లేదా గ్రాడ్యుయేషన్‌తో డీఎడ్/ బీఎడ్ ఉండాలి. **రాతపరీక్ష తేది:** 16.09.2018. **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ:** 22.06.2018 నుంచి 19.07.2018 వరకు. **పూర్తి వివరాలు:** 12.06.2018 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. **వెబ్‌సైట్:** https://ctet.nic.in/

### వాక్ ఇన్స్

**ఎంఎస్ఎంఈ- టూల్ రూమ్**

హైదరాబాద్‌లోని ఎంఎస్ఎంఈ- టూల్ రూమ్‌లో ఒప్పంద ప్రాతిపదికన ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ. **విభాగాలు / పోస్టులు:** సీఏడీ/ సీఏఎం/ సీఏఈ, ఎంబెడెడ్ సిస్టమ్స్, అకడమిక్, ఇంగ్లిష్, మ్యాథమేటిక్స్, ఆపరేటర్స్/ ట్రేడ్స్‌మెన్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్/ పర్సనల్ సెక్రటరీ, హార్డ్‌వేర్ ఇంజినీర్/ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్. **అర్హత:** సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, బీఏ, ఎంఏ, ఎంఎస్సీ ఉత్తీర్ణత. **ఇంటర్వ్యూ తేది:** 08.06.2018.

**వెబ్‌సైట్:** http://www.citdindia.org/

**పుణె కంటోన్మెంట్ బోర్డులో ఖాళీలు**

పుణె కంటోన్మెంట్ బోర్డు నిర్వహిస్తున్న వివిధ పాఠశాలల్లో ఒప్పంద ప్రాతిపదికన టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ.

**పోస్టు:** స్పెషల్ ఎడ్యుకేటర్స్, కౌన్సెలర్, సబ్జెక్టు టీచర్లు, ఆయా, ల్యాబ్ అసిస్టెంట్, టెక్నికల్ హెల్పర్, ప్యూన్ తదితరాలు. **ఖాళీలు:** 95 **అర్హత:** ఐటీఐ, డిప్లొమా, బ్యాచిలర్ డిగ్రీ, పీజీ, డీఎడ్, బీఎడ్. **ఇంటర్వ్యూ తేదీలు:** జూన్ 11, 12.

**వేదిక:** డాక్టర్ అంబేడ్కర్ మెమోరియల్ హై స్కూల్, షోలాపూర్ బజార్, పుణె. **వెబ్‌సైట్:** www.punecantonmentboard.org

మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు